ఆర్-3 కాల్వ పక్కన ఇండ్లలోకి వరద

నేరేడుచర్ల, అగస్టు 8 : సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయడంతో జాన్‌పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్-3 కాల్వ ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల టౌన్ హాల్ సమీపంలో కాల్వ పక్కన ఉన్న ఇండ్లలోకి వరద వచ్చి చేరుతుండడంతో గృహస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని ఇండ్లలో ఊట నీరు వస్తుండడంతో వస్తువులన్నీ తడుస్తున్నాయి. నీటి విడుదలకు ముందు ఎన్ఎస్పీ సిబ్బంది కాల్వలో కొంత మేర పూడిక తీసినప్పటికీ సమయాభావం వల్ల మరికొన్ని చోట్ల అలాగే వదిలేశారు. పూర్తిస్థాయిలో పూడిక తీస్తే ఈ సమస్య ఉండేది కాదని బాధితులు వాపోతున్నారు.

ఇండ్లలోకి వచ్చిన నీళ్లు

కాల్వ కట్ట ఆక్రమణ వల్లే సమస్య : డీఈ

విషయం తెలుసుకున్న ఎన్ఎస్పీ డీఈ అమరేందర్‌రెడ్డి సిబ్బందితో కలిసి కాల్వ వెంట ఇండ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాల్వ కట్ట ఆక్రమణ వల్లే ఈ సమస్య వచ్చిందని పేర్కొన్నారు. ఇండ్లు ఉన్న వైపు అసలు కట్ట లేకుండా తీసేయడం వల్లే నీరు లోపలికి వస్తుందన్నారు. 68 క్యూసెక్కుల నీరు వదలాల్సి ఉండగా 65 క్యూసెక్కులే వదలుతున్నామని, ఇప్పుడు 50 క్యూసెక్కులకు తగ్గించినట్లు తెలిపారు. ఇంకా తగ్గిస్తే కాల్వ చివరి రైతుల భూములకు నీరు అందదని, పెంచితే కాల్వకట్టను ఆక్రమించుకున్న చోట ఇండ్లలోకి నీళ్లు వస్తాయని స్పష్టం చేశారు.

40 ఏళ్లుగా ఈ సమస్య లేదు

ఇంట్లోకి ఊట నీరు వస్తుండడంతో సామాన్ మొత్తం తడిసిపోతుంది. 40 ఏళ్లుగా కాల్వ పక్కనే ఉంటున్నం. ఎప్పుడూ ఇలా నీళ్లు రాలేదు. కాల్వ పక్కన మొత్తం చెట్లు పెరిగినయ్, చెత్త చెదారం నిండి నీళ్లు ఇంట్లకు వస్తున్నయి. వెంటనే చెత్త తొలగించాలి.

– ఎరమళ్ల వెంకటమ్మ

విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచాలి : పూజా పాటిల్

- ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎన్సీఈఆర్టీ బృందం

అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పూజను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 8 : విద్యార్థుల అభ్యసన సామార్థ్యాన్ని పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎన్సీఈఆర్టీ ఢిల్లీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పూజా పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జీపీఎస్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆమె సందర్శించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విధానం, పిల్లల సామర్థ్యం, బేస్ టెస్ట్ వంటి అంశాలపై అధ్యయనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్వహించిన పరీక్ష ఆధారంగా తిరిగి 3 నెలల తరువాత మరోసారి పరీక్ష నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారి అశోక్, దేవరశెట్టి జనార్దన్, శ్రవణ్‌కుమార్, కస్తూరి శ్రీదేవి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నరసింహారెడ్డి

కొండమల్లేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

కొండమల్లేపల్లి/మాల్, ఆగస్టు 8 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశించారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను, చింతపల్లి మండలంలోని కురంపల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్య బోధన మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట జాయింట్ డైరెక్టర్ బి. వెంకటనరసింహారెడ్డి, ఆర్‌జేడీ విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, హెచ్ఎం రమావత్ నాగేశ్వర్‌రావు, దాతదూదిపాల శ్రీధర్‌రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ వాసవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రహీమున్నీసా బేగం, సీఆర్పీలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే అంటువ్యాధుల నిర్మూలన

- అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

హాలియా, ఆగస్టు 8 : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే సీజనల్, అంటువ్యాధులను అరికట్టవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర అన్నారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం హాలియాలోని బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ మునవ్వర్ అలీ, మెనేజర్ అబ్దుల్ రషీద్, అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలి

- డీఎంహెచ్ఓ శ్రీనివాస్


వేములపల్లి పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ

మిర్యాలగూడ, ఆగస్టు 8: ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ శ్రీదేవి వైద్యాధికారులను సూచించారు. గురువారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని సందర్శించి రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సిజేరియన్ వల్ల కలిగే నష్టాలను గర్భిణులకు వివరించి సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరద్, డీటీసీఓ డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓలు గీతావాణి, కేస రవి, వేణుగోపాల్‌రెడ్డి, గైనకాలజిస్ట్ వహీదా, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

మిర్యాలగూడ(వేములపల్లి), ఆగస్టు 8: డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ గురువారం వేముపలల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. దోమల నివారణకు గ్రామాల్లో ఫాగింగ్ చేపట్టాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛ ప్రపంచాన్ని భావితరాలకు అందిందాం

- జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

త్రిపురారం, ఆగస్టు 8: కలుషితం లేని స్వచ్ఛ ప్రపంచాన్ని భావితరాలకు అందించే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్క నాటారు. ప్రతి ఒక్కరు తమ ఇంటినే కాకుండా పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలన్నారు. అనంతరం 200 మందికి గుడ్డ సంచులను అందించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీదేవి, ఎంపీడీఓ విజయకుమారి, ఎంపీఓ సుధీర్‌కుమార్, కోడిరెక్క రాజేంద్రకుమార్, ఏపీఓ శ్యామల, ఏపీఎం అశోక్, ఏఈ వెంకట్‌రెడ్డి, ఎంఈఓ బాలాజీనాయక్, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తిరుమలగిరిలో మొక్క నాటుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ఆగస్టు 8 : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అధికారులతో స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అన్ని శాఖల ద్వారా చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు క్లుప్తంగా అందించాలని సూచించారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర వేడుకలకు ఇన్‌చార్జి అధికారిగా సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్‌ను నియమించినట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ వేణుమాధవ్, జడ్పీసీఈఓ అప్పారావు, సీపీఓ కిషన్, డీటీడీఓ శంకర్, డీఈఓ అశోక్, డీసీఓ మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరిలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం మొక్కలు నాటారు. అనంతరం స్థానిక పీహెచ్ఎసీ, తాసీల్దార్ కార్యాలయం సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, కమిషనర్ రామదుర్గారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని కుక్కడం ఆవాసం లాఖ్య తండా రోడ్డుకు ఇరువైపులా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం మొక్కలు నాటారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన పీహెచ్‌సీలో పరికరాల కోసం రూ.లక్ష మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. జడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీపీఓ యాదగిరి, జడ్పీ సీఈఓ అప్పారావు, డీఎల్‌పీఓ నారాయణరెడ్డి, డిప్యూటీ సీఈఓ శిరీష, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, తాసీల్దార్ అమీన్‌సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్ ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే సామేల్ రాక

మద్దిరాల, ఆగస్టు 8 : స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడానికి ఎమ్మెల్యే మందుల సామేల్ రానున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు గురువారం తెలిపారు. లబ్ధిదారులు, కార్యకర్తలు హాజరు కావాలని సూచించారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

మద్దిరాల, ఆగస్టు 8 : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పులుగుజ్జు అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ గురువారం అవిలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పంపిన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని వారికి అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, చంద్రమౌళి, రాజు, సుంచు అవిలయ్య, రాజేంద్రప్రసాద్‌రావు, మారెల్లి యాకయ్య తదితరులున్నారు.

నేడు మాజీ ఎమ్మెల్యే కిశోర్ రాక

మండలంలోని ముకుందాపురం గ్రామంలో నేడు జరుగనున్న మత్యాలమ్మ పండగకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రానున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ అజయ్‌కుమార్

నడిగూడెం, ఆగస్టు 8 : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో గురువారం సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానలో వ్యక్తి మృతి

– వైద్యం వికటించడమే కారణమని బాధిత కుటుంబం ఆందోళన

సూర్యాపేట టౌన్, ఆగస్టు 8 : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందాడని బంధువులు గురువారం ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి ఇద్దయ్య(62) మోకాలి నొప్పికి ఆపరేషన్ చేయించుకునేందుకు దవాఖానలో చేరాడు. వైద్యులు మొదట ఓ ఇంజక్షన్ చేయగా ఇద్దయ్య అపస్మారక స్థితికి వెళ్లాడని, అనంతరం మరో ఇంజక్షన్ వేయగానే మృతి చెందాడని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన విషయాన్ని తమకు తెలుపకుండా నిర్వాహకులు మెరుగైన చికిత్స అంటూ ప్రభుత్వ జనరల్ దవాఖానకు అంబులెన్స్‌లో మృతదేహాన్ని తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ దేవతలకు బోనాలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 8 : నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి వద్ద గురువారం పట్టణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జెర్రిపోతుల భరత్, వేముల నర్సింహ, యానాల రాంరెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుల్ల సంపత్, గోలుసుల చందు, జిల్లా మహేశ్, చిన్న, అనిల్, రాములు, గోపాల్ పాల్గొన్నారు.

విహార యాత్రలకు ఆర్టీసీ బస్‌బుకింగ్‌లో 10 శాతం రాయితీ

నల్లగొండ రూరల్, ఆగస్టు 8: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈ నెల 5 నుంచి వచ్చే నెల 3 వరకు శుభకార్యాలకు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ అందిస్తున్నట్లు నల్లగొండ డిపో మేనేజర్ ఎం.శ్రీనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సురక్షిత ప్రయాణం సాగించాలని కోరారు

రోడ్లిలా.. బడికెళ్లేదెలా?

గ్రామాల్లోని రోడ్లు అస్తవ్యస్తంగా మారడం తో స్థానికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే మట్టిరోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. నాగారం మండలం పస్తాల, అర్వపల్లి మండలం వేల్పుచర్ల గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. గ్రామాల్లో సీసీరోడ్లు లేక బురద రోడ్డుపైనే నడుచుకుంటూ విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నారు. అధికారులు స్పందించి సీసీరోడ్లు వేసి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

– తిరుమలగిరి(నాగారం)/ అర్వపల్లి, ఆగస్టు 8

నాగారం మండలం పస్తాలలో బురద మయంగా మారిన రోడ్డు మీది నుంచి పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

అర్వపల్లి మండలం వేల్పుచర్లలో చిత్తడిగా మారిన బురద రోడ్డుపై విద్యార్థులు

పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవం

- కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, ఆగస్టు 8: ఈ నెల 15వ తేదీన స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమంపై అతిథి సందేశానికి సంబంధించిన నోట్స్‌ను ఈ నెల 12లోగా సీపీఓకు అందచేయాలన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో అన్ని వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని డీపీఆర్వో, డీఈఓలను ఆదేశించారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌వోను, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ట్రాన్స్‌కో ఎస్ఈని, శకటాలను రూపొందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎస్పీ శరత్ చంద్రపవార్, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, పూర్ణచంద్ర ఉన్నారు.

భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 8: భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతలపాలెం గ్రామం లో గురువారం అధికారులు, సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఇంకుడు గుంతలు తవ్వారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, నాయకులు పాల్గొన్నారు.

లిఫ్ట్ పనులు పరిశీలన

అడవిదేవులపల్లి : మండలంలోని చిట్యాల గ్రామ శివారులో నిర్మిస్తున్న దున్నపోతులగండి లిఫ్ట్ పనులను ఎమ్మెల్యే బీఎల్ఆర్ గురువారం పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు ఉన్నారు.

మహిళా సంఘాల డబ్బు స్వాహా

- ఖాతాల్లో జమ చేసిన డబ్బులను కాజేసిన ఎస్‌బీఐ సీఎస్‌పీ నిర్వాహకుడు

చిట్యాల, ఆగస్టు 8 : సమభావన సంఘాల మహిళల డబ్బులను ఎస్‌బీఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ (సీఎస్‌పీ) నిర్వాహకుడు కాజేసిన ఘటన చిట్యాలలో గురువారం వెలుగు చూసింది. చిట్యాల ఎస్‌బీఐ సమీపంలో చౌటుప్పల్‌కు చెందిన ఐతగోని వెంకటేశ్ ఎస్‌బీఐ సీఎస్‌పీను నిర్వహిస్తున్నాడు. పొదుపు సంఘాల బాధ్యులు తమ సంఘాలకు చెందిన డబ్బులను లోన్ ఖాతాల్లో జమ చేయమని చెప్పి సెంటర్ నిర్వాహకుడికి ఇవ్వగా అతను వారికి డుప్లికేట్ రసీదు ఇచ్చి సదరు డబ్బులను ఖాతాల్లో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నాడు. ఇలా సంవత్సర కాలంగా రూ.30 లక్షల వరకు సొంతానికి వాడుకున్నట్లు తెలిసింది. ఈ విషయం వారం క్రితమే బ్యాంకు, ఐకేపీ అధికారులకు తెలిసినప్పటికీ వారు విషయాన్ని గోప్యంగా ఉంచి నిర్వాహకుడి నుంచి డబ్బులు రికవరీ చేస్తున్నారు. ఇటీవల ఓ సంఘానికి చెందిన సభ్యులు తమకు లోను కావాలని బ్యాంక్‌కు వెళ్లగా గతంలో తీసుకున్న లోను చెల్లించలేదని బ్యాంకు అధికారులు వారికి చెప్పారు. అయితే తాము క్రమం తప్పకుండా సీఎస్‌పీలో డబ్బులు చెల్లిస్తున్నట్లు బ్యాంక్ అధికారులకు తెలిపింది. దాంతో అప్రమత్తమైన ఐకేపీ, బ్యాంక్ అధికారులు సీఎస్‌పీ నిర్వాహకుడిని విచారించగా పిట్టంపల్లి, పెద్దకాపర్తి, ఆనుగూడెం గ్రామాల్లోని 35 సంఘాలకు సంబంధించిన సుమారు రూ.30 లక్షలు తాను వాడుకున్నట్లు అతను ఒప్పుకున్నాడు. దాంతో బ్యాంకు అధికారులు అతడి వద్ద నుంచి కొంత నగదును రికవరీ చేసినట్లు తెలిసింది. అయితే ఎంత మొత్తం రికవరీ చేశారో అధికారులు తెలుపలేదు.

సంఘాల డబ్బులకు ధోకా లేదు : ఏపీఎం

మహిళా సంఘాల సభ్యులు చెల్లించిన డబ్బులకు రసీదులు ఉంటే చాలని, ఆ డబ్బులకు ఢోకా లేదని ఐకేపీ ఏపీఎం పద్మ తెలిపారు. ఇప్పటి వరకు దుర్వినియోగం అయినట్లు గుర్తించిన డబ్బులను ఆయా సంఘాల ఖాతాల్లో జమ చేస్తున్నామని, ఇంకా ఎవరి డబ్బులైనా దుర్వినియోగం అయినట్లు ఆధారాలతో చూపిస్తే వాటికి సంబంధిత బ్యాంకు బాధ్యత వహిస్తుందని ఆమె వివరించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్క నాటుతున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నేరేడుచర్లలో మొక్కలు నాటుతున్న అధికారులు

సూర్యాపేట, ఆగస్టు 8 : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ నారాయణరాజు, డీసీఆర్‌బీ సీఐ పాండరి, పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు, డీసీఆర్‌బీ, ఎస్‌బీ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

- నేరేడుచర్ల : 'స్వచ్ఛదనం – పచ్చదనం'లో భాగంగా పట్టణంలో గురువారం మున్సిపల్ చైర్మన్ బచ్చకూరి ప్రకాశ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు నాగయ్య, షేక్. బాష, సాయిరాం, సరిత, లలిత, అధికారులు, ఆర్పీలు, పారిశుధ్య సిబ్బంది, ప్రజ ప్రతినిధులు పాల్గొన్నారు.
- నడిగూడెం : మండల పరిధిలోని తెల్లబెల్లి జడ్పీహెచ్ఎస్‌లో గురువారం ఎంపీఓ విజయకుమారి మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పద్మావతి, వీరస్వామి, నాయకులు నారాయణరావు, వీరబాబు, సీఆర్పీ నందిగామ రామారావు, కార్యదర్శి లక్ష్మీ ప్రవళిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- సూర్యాపేట అర్బన్ : జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాల ఆవరణలో డాక్టర్ పి.జానయ్య మొక్క నాటి మాట్లాడారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.
- చివ్వెంల : మండల పరిధిలోని తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్, పల్లెప్రకృతి వనం ఆవరణలో గ్రీన్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏపీఓ నాగయ్య మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రీన్ క్రాస్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తండు నాగరాజు, హెచ్ఎం ధనలక్ష్మి, సైదులు, విజయ్, నర్సయ్య, రాంబాబు పాల్గొన్నారు.
- తిరుమలగిరి(నాగారం) : నాగారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అయిలయ్య మొక్కలు నాటారు. ఏఎస్ఐ వెంకటయ్య, రైటర్ శేఖర్, కానిస్టేబుళ్లు రవీందర్, నారాయణరెడ్డి, వీరూ నాయక్ పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట : జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, ఆగస్టు 8 : విద్యార్థులు, పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. 'స్వచ్ఛదనం–పచ్చదనం'లో భాగంగా గురువారం కుడకుడ జడ్పీ హెచ్ఎస్‌లో విద్యార్థులు, మహిళలకు సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి మాట్లాడారు. అనంతరం వీధి కుక్కల సంతాన నిర్మూలణ కేంద్రాన్ని సందర్శించారు. తడి, పొడి చెత్తతో సేంద్రీయ ఎరువు తయారీని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్లు వేములకొండ పద్మ, పగిళ్ల సుమిల, మున్సిపల్ ఏఈ సుమంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేశ్, టీఎంసీ శ్వేత,